విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

నగర పంచాయతీలు పలు అభివృద్ధి పనులకు చైర్‌పర్సన్ శంకుస్థాపన

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం :బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని 18వ వార్డు మంగళ కట్ట రెండవ వార్డ్ అర్జున వాడ ఏరియాలో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్లకు డ్రైనేజీ కాలువలకు గురువారం శంకుస్థాపన నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ గడప గడపకు" మన ప్రభుత్వం కార్యక్రమంలో" భాగంగా మన కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పర్యటనలో భాగంగా మంగళ కట్ట ఏరియాలో హరిజన వాడలో స్థానికంగా ఉండే ప్రజలంతా తమ రోడ్లు సరిగా లేవని వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి, గడపగడపకు "మన ప్రభుత్వం కార్యక్రమంలో మంగళకట్ట రూ.10,00,000 హరిజనవాడ 10 లక్షలు నిధులను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. అలాగే పదో వార్డులు కూడా సిరి హరివిల్లు లేఔట్లలో 10 లక్షల రూపాయలతో డ్రైనేజీ కాలువలు నిర్మించారు ఈ కాలువలను మున్సిపల్ చైర్ పర్సన్ మురళి గురువారం కౌన్సిలర్ మల్లారెడ్డితో కలిసి పరిశీలించారు. అడిగిన వెంటనే మన ఎమ్మెల్యే స్పందించి ఇక్కడ రోడ్లు వేస్తున్నందుకు స్థానికంగా ఉండే ప్రజలంతా తమ సంతోషాన్ని తెలియజేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ మోర్ల జయంతి, వైయస్ఆర్ సీపీ నాయకులు మేనకూరి సీతారామ రెడ్డి, మోర్ల మురళి గారు, మోర్ల భరత్ గారు, సుధాకర్ రెడ్డి, స్థానికంగా ఉండే ప్రజలు పాల్గొన్నారు.

రేబాలలో అనాధాశ్రమం ప్రారంభం

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం : మండలంలోని రేబాల గ్రామపంచాయతీ కొత్తూరు నందు. సర్పంచి భాగ్యలక్ష్మి ఆశాదీప్ అనాధ ఆశ్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతోమంది అనాధలకు. వృద్ధులకు అభాగ్యులకు ఇటువంటి ఆశ్రమంలో ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఇటువంటి మంచి సంకల్పం కలిగి ఆశ్రమాన్ని రేబాల గ్రామంలో ఏర్పాటు చేసి నడుపుతున్న నిర్వాహకులు బత్తల శేషాద్రికి. కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో. మస్తానయ్య సచివాలయ కన్వీనర్ హరి ప్రసాద్ రెడ్డి కుండా విజయ్ కుమార్ రెడ్డి శివకుమార్ సురేంద్ర జానకయ్య రక్షణ సైన్య ప్రార్థన మందిరం పాస్టర్లజాన్ సామ్యూల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజారోగ్యం : దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి

విశాలాంధ్ర-ముత్తుకూరు: జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులలో చేస్తున్న వైద్య పరీక్షలతో ప్రజలకు వారిలో ఉన్న రోగాలు బయటపడుతున్నాయని రాష్ట్ర హార్టికల్చర్ యూనివర్సిటీ డైరెక్టర్ దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మండలంలోని మల్లూరు సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ శరీరంలో అనుకుంటూ ఉన్నటువంటి కొందరు ఈ కేంద్రానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవడంతో షుగర్, బిపి, కంటి చూపు లోపించడం వంటివి బయట పడుతున్నాయని తెలిపారు. జాగ్రత్తలు తీసుకునేందుకు ఈ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ఎంపీపీ గండవరపు సుగుణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం వల్ల అనేకమందికి ఎంతో మేలు జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఎంపీడీవో ప్రత్యూష అధ్యక్షత వహించగా, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ లక్ష్మణ కుమార్ సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో పాటూరు వారి కండ్రిగ సర్పంచ్ మాచిరెడ్డి రాజారామిరెడ్డి, ఉపసర్పంచ్ కొండారెడ్డి, స్థానిక నాయకులు రంగనాథ్ లు పాల్గొన్నారు. అలాగే దువ్వూరు వారి పాలెం సర్పంచ్ అన్నాబత్తిన కృష్ణవేణి, భర్త వెంకట శేషాచలపతి లు సభలోని వారందరినీ శాలువాలతో సన్మానించారు. అలాగే ఐసిడిఎస్ సూపర్వైజర్ సుబ్బమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్లు పోషకాహార స్టాల్ ఏర్పాటు చేశారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం :ముప్పవరపు కిషోర్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కందుకూరు అర్బన్ పరిధిలోని గుర్రం వారి పాలెం సచివాలయం పరిధిలో ఉన్న ప్రజలకు శిబిరం ఏర్పాటు చేశారు. చేశారు. ఈసందర్భంగా జెసి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ ప్రజలందరికి ఆరోగ్యం చేకూరాలని సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు చేస్తున్నారన్నారు.న్నారు. శాసన సభ్యులు మానుగుంట మహీధరరెడ్డి పర్యవేక్షణలో సచివాలయం వారిగా ఆరోగ్య సురక్ష క్యాంపు లు ప్రజలందరికి అందుబాటులో వుండే విధంగా మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఏర్పాటు చేశారన్నారు. ఈకార్య క్రమంలో సచివాలయం కన్వీనర్లు షేక్ మస్తాన్ బాషా మల్లీశ్వరి షేక్ పక్రుద్దీన్ ఆలీ అహ్మద్ గృహ సారథులు వాలంటీర్లు మున్సిపల్ డి.యీ రమేష్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ వైద్యులు ఆశావర్కర్లు ఏ యన్ యంలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి సహాయకురాలికి కార్యకర్తగా పదోన్నతి

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని రాపూరు బీసీ కాలనీ అంగన్వా డి కేంద్రంలో సహాయకురాలుగా పనిచేస్తున్న షేక్. మొహతాజ్ కు అంగన్వాడి కార్యకర్తగా పదోన్నతి లభించింది.ఈ మేరకు జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. హేన సుజనా రాపూరు సిడిపిఓ కార్యాలయానికి ఉద్యోగ పదోన్న తి ఉత్తర్వులను పంపారు.దీం తో ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిటీ డె వలప్మెంట్ చైర్మన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి చేతుల మీదుగా మొహతాజ్ తన ఉద్యోగ పదోన్నతి ఉత్తర్వులను అందుకున్నారు. ఈ కార్యక్రమం లో రాపూరు సిడిపిఓ జి. సునం ద, అంగన్వాడి సూపర్వైజర్ జె. రాజ్యలక్ష్మి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాపూరు మండల ప్రము ఖులు పాపకన్ను మధుసూధన్ రెడ్డి,వైఎస్ఆర్ సిపిమండలాధ్యక్షులు పాపకన్ను దయాకర్ రెడ్డి, మండల వ్యసా య సలహామం డలి చెర్మన్, ప్రముఖ పుణ్యక్షేత్ర మైన పెంచలకోనదేవస్థానపాల కవర్గ మాజీ చెర్మన్ నెల్లూరు ర వీంద్రా రెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్ సిపి రైతు సంఘం కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి,వైఎస్ ఆర్ సిపి తిరుపతి పార్ల మెంట్ జిల్లా కార్యవర్గ సభ్యులు క య్యూరి చెంచు రామిరెడ్డి,మం డల సచివాలయ జెసిఎస్ ఇంచార్జి దందొలు లక్ష్మీ నారయ ణ రెడ్డి, శ్రీకిరెడ్డి రాఘవరెడ్డి చారిట బుల్ ట్రస్ట్ చెర్మన్ శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి,దుగ్గిరెడ్డినరసింహరెడ్డి,తది తరులు ఉన్నారు.

రొమ్ము క్యాన్సర్‌పై ప్రజావగాహన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రతి సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ అక్టోబర్ నెలను రొమ్ము క్యాన్సర్ అవగాహన నెలగా పరిగణించారు. అక్టోబర్ నెల రొమ్ము క్యాన్సర్ కోసం అంకితం చేయబడినదని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించగా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా శాఖ ఛైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర రెడ్డి ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్‌లో రొమ్ము క్యాన్సర్ అవగాహన కార్యక్రమమును నిర్వహించారు. క్యాన్సర్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి. లక్ష్మి, కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ అధ్యక్షతన సుమారు 200 మంది విద్యార్థినలకు రొమ్ము క్యాన్సర్ మీద అవహాగాన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎం. నాగేశ్వర రావు, సర్జికల్ ఆంకాలజిస్ట్ మెడికల్ సూపరింటెండెంట్, డాక్టర్ గీతా ఉష్రశ్రీ రేడియషన్ ఆంకాలజిస్ట్, డాక్టర్ ఏ. లోకేశ్వరి రేడియషన్ ఆంకాలజిస్ట్, డాక్టర్ ఎం. హేమంత్, మెడికల్ ఆంకాలజిస్ట్, డాక్టర్ ఆర్.ఇ.ఎ.ముత్తు, సర్జికల్ ఆంకాలజిస్ట్, డాక్టర్ హరితా రాణి, రేడియాలజిస్ట్, క్యాన్సర్ యొక్క లక్షణాలు క్యాన్సర్యొక్కనివారణకు తగిన సూచలను కాన్సర్ అవగాహన సదస్సుకు వొచ్చిన విద్యార్థినలకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎం.డి.జుబేర్, కన్వీనర్ కమలేశ్ జైన, కో-కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లలితా త్రిపురసుందరీ రూపంలో శ్రీ మహాలక్ష్మి

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు లోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రీ మహాలక్ష్మీ శ్రీ లలితా త్రిపుర సుందరీ అలంకారంలో భక్తుల కు దర్శనం మిచ్చారు.రాపూ రు మేజర్ పంచాయతీ లోని మ ద్దుల మడుగు సమీపంలో వెలసి యున్న మహా వి ష్ణువు శ్రీఅయ్యప్ప దేవాలయం లో శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి జరుగుతున్న దశరా శరన్నవ రాత్రుల ఉత్సవాలు జరుగుతున్నాయి.ఆలయ కమిటి సభ్యులు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి- మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లాలో పేదల గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలనిరాష్ట్రవ్యవసాయ,సహకార, మార్కెటింగ్,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి హౌసింగ్ అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పరిషత్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో గృహ నిర్మాణం, భూ సమస్యలు, పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగాలు, భూ పంపిణీ, సర్వేపల్లి నియోజకవర్గం సమస్యలపై జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ లతో మంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల గృహ నిర్మాణాల్లో అక్కడక్కడ అవకతవకలు జరుగుతున్నట్లు లబ్ధిదారులుతమదృష్టికితీసుకువస్తున్నారని,గృహనిర్మాణాల్లోఅవకతవకలు జరిగితే సహించేది లేదని హౌసింగ్ అధికారులను హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో ఎక్కడా కూడా హౌసింగ్‌లో పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. లబ్ధిదారుల నుంచి డబ్బులు తీసుకొని పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లపై పోలీసు కేసులు పెట్టాలని అధికారులను ఆదేశించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఇళ్ల నిర్మాణ పురోగతిని ఏరోజుకారోజు తనదృష్టికిఫోటోలతోసహావివరించాలని ఆదేశించారు. నియోజకవర్గంలో ఎస్టీ లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణాల కోసంఇచ్చిన రూ 15 వేలరూపాయలు సక్రమంగా వినియోగించారా, లేదా అని విచారించి నివేదికనివ్వాలని ఎంపీడీవోలను మంత్రి ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన అన్నిపనులను ఈనెలాఖరులోగాపూర్తిచేయాలనిఅధికారులనుఆదేశించారు.గ్రామాల్లో పర్యటించినప్పుడు ప్రజలు కోరిన సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు, ఇతర అభివృద్ధి పనులను ప్రభుత్వం మంజూరు చేసిందని, వీటిపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేయాలన్నారు. పరిశ్రమల్లో స్థానిక యువతకు 75 శాతం ఉద్యోగాలు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని పరిశ్రమలశాఖఅధికారులను ఆదేశించారు. నిబంధనలు పాటించని యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనకాడవద్దని పేర్కొన్నారు. కొత్తగా స్థాపించే పరిశ్రమలయాజమాన్యాలకు ముందుగానే75శాతంఉద్యోగాలుస్థానికులకుకేటాయించాలనితెలియజేయాలన్నారు.జిల్లాలోఅర్హులైనసాగుదారులకుత్వరలోపట్టాలపంపిణీచేయనున్నట్లు, ఇందుకు సంబంధించిన ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే గ్రామాల్లో ఉన్న రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ నాగరాజు, ఆర్డబ్ల్యుఎస్, ఆర్అండ్ బి,పిఆర్ ఎస్ఈలు రంగవరప్రసాద్, గంగాధర్, అశోక్ కుమార్, ఎంసుధాకర్,ఆర్డీవో మలోల,ఎంపీడీవోలు, తహశీల్దార్లు, ఇంజనీరింగ్ అధికారులుపాల్గొన్నారు.

బిట్రగుంటలో ఫ్లైఓవర్ బ్రిడ్జినిర్మాణానికి రైల్వేఅధికారుల సన్నద్ధం

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలకేంద్రంలోని144 లెవెల్ క్రాసింగ్ రైల్వేగేటుపై ఫ్లై ఓవర్ రైల్వే బ్రిడ్జినిర్మాణంపనులనురైల్వే అధికారులుగురువారం పరిశీలించారు బోగోలు,దగదర్తి జల దంకి, ఎఎస్‌పేట మండలాల ప్రజల చిరకాల వాంఛ ఫలించేందుకుత్వరలో అంకురార్పణ జరగ నుంది. కేంద్ర ప్రభుత్వంగతిశక్తిపథకంకింద మంజూరుచేసిన ఫ్లై ఓవర్ బ్రిడ్జల నిర్మాణం పనులలో బిట్రగుంట ఫ్లైఓవర్ మంజూరుకావడంపట్లఈ ప్రాంతవాసులుఆనందంవ్యక్తం చేసున్నారు. బోగోలు నడిబొడ్డులోని రైల్వేగేటుదాటిప్రయాణం చేయాలంటే నరకం అనుభవించాల్సి వచ్చేది. ప్రాణాపాయ స్థితిలో కూడా గేటు తెరుచుకోక ప్రాణాలుకోల్పోయిన సంఘటనలు కోకొల్లలు అలాంటి పరిస్థి తులలో బ్రిడ్జినిర్మాణానికి అధికారులుసమాయత్తంకావడం శుభ సూచకంగాభావిస్తున్నారు బ్రిడ్జి నిర్మాణంచేపట్టేందుకురైల్వేగేటుకు అనుసంధానంగా ఉన్న విద్యుత్ ఆర్డబ్ల్యూఎస్ ఆర్అండ్ బి అధికారులతో చర్చించిఅవసరమైన ప్రత్యామ్నాయఏర్పాట్లు చేసుకునేందుకు సూచనలుచేశారు గేటుకు ఇరువైపులా 400 మీటర్ల మేరబ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని నిర్మాణ సమయంలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండాతేలికపాటి వాహనాలను కుమ్మరిపాలెం గేటు భారీవాహనాలనుకొండబిట్రగుంట మీదగాతరలించేందుకునిర్ణయం తీసుకున్నారు పైకార్యక్రమంలో రైల్వేగతిశక్తి అధికారులు బాబురావురాజేంద్రప్రసాద్ స్థానిక ఐఓడబ్ల్యూ రాజేష్ కావలిఆర్ అండ్ బి డిఈ వేణుగోపాల్ ఏఈ భరత్ కుమార్ బోగోలు మండలంలోని వివిధ శాఖల అధికారులుపాల్గొన్నారు.

జిల్లాలో 18090 లబ్ధిదారులకు జగనన్న చేదోడు రూ.18.09 కోట్లు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు జిల్లాలోపేదబడుగు బలహీన వర్గాలఅభివృద్ధి,సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తూ పేదల పక్ష పాతి గా నిలిచారని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నుండి గురువారం జగనన్న చేదోడు పథకం క్రింద లబ్ధిదారుల ఖాతాలలో బటన్ నొక్కి నగదు జమ చేయగా నెల్లూరు కలెక్టరేట్ తిక్కన ప్రాంగణం నుండి కలెక్టర్ఎం .హరినారాయణన్ ,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అరుణమ్మ, మేయర్ స్రవంతితదితరులువర్చువల్ గాపాల్గొన్నారు. లబ్ధిదారులైన రజకులు నాయి బ్రాహ్మణులు, టైలర్లకు మెగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ పాదయాత్ర లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ కుల, మత వర్గాలకు, పార్టీలకతీతంగా ముఖ్యమంత్రిపథకాలుఅందజేస్తున్నారన్నారు. సమాజానికి వెన్నెముక అయిన బీసీలు మిగిలిన వారితో సమానంగా ఎదగాలని ముఖ్యమంత్రి జగనన్న చేదోడు పథకం ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నారనిపేర్కొన్నారు.ఏడాదికి రూ.10,000 చొప్పున గత నాలుగు సంవత్సరాలలో లక్షలాది మంది రజకులు , నాయి బ్రాహ్మణులు, టైలర్లకు 1252 కోట్లు లబ్ధి చేకూర్చారని ఆమె పేర్కొన్నారు. కలెక్టర్ఎం.హరినారాయణ మాట్లాడుతూ జిల్లాలో 18090 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి పదివేల చొప్పున రూ 18.09 కోట్లు సీఎం జగన్ వారి ఖాతాల్లో జమ చేశారన్నారు. వృత్తి చేసుకునే పేద వర్గాల వారు వడ్డీల బారిన పడకుండా ప్రభుత్వం ఇస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.నాలుగు విడతల్లో మొత్తం రూ. 69.18 కోట్లుమొదటి విడత లో రూ .16.57 కోట్లు, 2 వ విడతలో రూ .16.01 కోట్లు, 3 వ విడతలో రూ.18.52 కోట్లు , 4 వ విడత లో రూ .18.09 కోట్లు మొత్తం నాలుగు విడతల్లో రూ .69.18 కోట్లు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, జంగం కార్పొరేషన్ చైర్ పర్సన్ ప్రసన్న, సంచార జాతుల చైర్ పర్సన్ ఆసిఫా, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నిర్మలాదేవి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలపై వామపక్షాల ప్రజా బ్యాలెట్

- కార్పొరేట్ సంస్థలకు లబ్ధి చేకూరుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

-ప్రజా వ్యతిరేఖ విధానాలకు స్వస్తి పలకాలని వామపక్ష నేతలు హితవు

విశాలాంధ్ర - కావలి: పెరిగిన కరెంటు చార్జీలపై వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ఎదుట గురువారం ప్రజా బ్యాలెట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ బ్యాలెట్ ద్వారా మొత్తం 205 ఓట్లు పోల్ కాగా పెరిగిన కరెంటు చార్జీలను వ్యతిరేకిస్తూ 204 ఓట్లు రాగా, అనుకూలంగా ఒక ఓటు మాత్రం రావడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కరవది భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన ఎంత బాగుందో ఈ ప్రజా బ్యాలెట్ ద్వారా తెలుస్తుందని, ఈ ప్రజాభిప్రాయ సేకరణ ప్రభుత్వానికి చంప పెట్టు లాంటిదని, ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత చాలా తీవ్రంగా కనబడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు పెద్దగా వరగబెట్టింది ఏమీ లేదన్నారు. ప్రభుత్వం ప్రజలపై రకరకాల భారాలను మోపుతుండటంతో ప్రజలు విసిగి వేసారి పోతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఈ ప్రజా వ్యతిరేకత ద్వారా గుణపాఠం నేర్చుకోవాలని, గతంలో కరెంటు చార్జీలు పెంచిన ప్రభుత్వాలు ఏవి కూడా మనుగడ సాగించలేదని, ఈ విషయాన్ని గమనంలోకి మన ముఖ్యమంత్రి తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా కార్పొరేట్ సంస్థలకు, బడా పారిశ్రామికవేత్తలకు లాభాలు చేకూర్చే పనిలో ముఖ్యమంత్రి ఉన్నారన్నారు. కేంద్రం తీసుకువచ్చిన సంస్కరణలను ఏ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకపోయినా, ప్రధాని అడుగులో అడుగు వేస్తూ మన రాష్ట్ర ప్రభుత్వం తూచ తప్పకుండా అమలు చేస్తుందని విమర్శించారు. అందులో భాగంగానే అనేకసార్లు కరెంటు చార్జీలను పెంచిందని, ఇప్పుడు మరలా స్మార్ట్ మీటర్లు పేరుతో ప్రజల నుంచి, రైతుల నుండి దోపిడి చేయాలని చూస్తున్నదని, ఇప్పటికైనా ప్రజా వ్యతిరేక విధానాలకు రాష్ట్ర ప్రభుత్వం స్వస్తి చెప్పాలన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, పెంచిన కరెంటు చార్జీలు, అన్ని రకాల యూజర్ చార్జీలను రద్దు చేయాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. పెంచిన కరెంటు చార్జీలు తగ్గించేంతవరకు దశలు వారీగా పోరాటాలను కొనసాగిస్తామని, పోరాటాల ద్వారానే ఈ పాలకులకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొప్పర్తి నాగరాజు, బలిజేపల్లి వెంకటేశ్వర్లు, దమ్ము దుర్గా బాబు, సిపిఎం నాయకులు పి.తిరుపాలు, జి మధుసూదన్ రావు, భోగి శెట్టి కిష్టయ్య, వై కృష్ణమోహన్, ఎస్ఎఫ్ఐ నాయకులు వై ఉదయ్, డివైఎఫ్ఐ నేతలు కే చెన్నయ్య, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామికి గొడుగులు సమర్పించిన సుధాచారి

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని బృందావనం కాలనీలో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామికి కావలి పట్టణ, మండల విశ్వబ్రాహ్మణుల సేవా సంఘం ఆధ్వర్యంలో గొడుగులు సమర్పణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. పట్టణంలోని విష్ణాలయం నుండి విశ్వబ్రాహ్మణులు పసుపు వస్త్రాలు ధరించి ఎంతో నిష్టగా గొడుగులతో, గోవింద నామస్మరణలతో ముందుకు సాగారు. దారి పొడవునా కేరళ వాయిద్యాలు, మంగళవాయిద్యాలతో పాటు మహిళలు కోలాటాలు, భజనలతో భక్తి భావాన్ని చాటి చెప్పారు. బృందావనం కాలనీ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవ రోజుకు గొడుగులు సమర్పించే కార్యక్రమం విశ్వబ్రాహ్మణులు చేస్తామని అడగగా బృందావనం కాలనీ వెంకటేశ్వర స్వామి గుడి కమిటీ వారు ఒప్పుకోవడం చాలా సంతోషంతో పాటు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పుత్తూరు సుధాచారి తెలిపారు. సాయంత్రం 5గంటలకు గొడుగులు పట్టుకుని బయలుదేరారు. దారిపొడవునా స్వామి వారి గీతాలతో, ప్రధమ కూడళ్ళలో బాణాసంచా ధ్వనులతో కార్యక్రమం విజయవంతంగా సాగింది.గొడుగులను శ్రీరాం మాల్యాద్రి స్వాగతించగా, గొడుగులకు వేద పండితులు పూజలు చేసి వేంకటేశ్వరునికి సమర్పించారు.

సైనికుల్లా పనిచేయాలి-తోట కిష్టయ్య

వైఎస్ఆర్ పార్టీ నుంచి15 కుటుంబాలు జనసేనలో చేరిక

విశాలాంధ్ర-రాపూరు : జనసేనా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను 2024లో ముఖ్యమంత్రిగా చూడా లన్న కోరిక మేరకు తెలుగు దేశం తో కలిసి ఐకమత్యంగా కాపులు పెద్దన్న పాత్ర పోషించాలని పిలుపు తో వెంకటగిరి నియేజక వర్గ మండలాలో జనసేన ఆత్మీయ సమావేశం నిర్వహించాలన్న పిలుపుతో రాపూరు మండలంలో గురువారం వేంకటగిరి నియోజకవర్గ కాపు, బలజ సంఘం అధ్యక్షులు తోట కిష్టయ్య ప్రత్యక్ష పర్వేక్షణ లో జనసేన జిల్లా కమిటి వీరమహిళ, రాపూరు మండల జనసేన మహిళా అధ్యక్షు రాలు కొండాపురం కస్తూరి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సంద ర్భంగా వేంకటగిరి నియోజక వర్గ కాపు బలిజసంఘంఅధ్య క్షులు తోట కిష్టయ్య మాట్లాడుతు నెల్లూరు జిల్లా జనసేన పార్టీ జిల్లా ఇంచార్జ్ మనకాంత్ చెన్నారెడ్డి ఆదేశాలు మేరకు అన్ని మండలంలో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం, పరిచయ కార్యక్రమం నిర్వహించాలన్న పిలుపుతో వేంకటగిరి నియోజక వర్గంలోని 3 మండలాలు నెల్లూరు జిల్లాలో వుండడంతో గురువారం రాపూరులోని బాలాజీ కళ్యాణ్ మండపంలో ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరి గిందని ఈసందర్భంగా వైఎస్ఆర్‌సిపికి చెందిన 15 కుటుంబా లు తోట కిష్టయ్య సమక్షంలో జనసేన పార్టీలో చేరారు.ఈ అత్మీయ సమావేశం లో జనసేన జిల్లా కార్యదర్శి చా ముండి రాధమ్మ,ఉప కార్యదర్శి ఆరం రాజేష్,జిల్లా కమిటీ వీరా మహిళ మరియు రాపూరుమం డల మహిళా అధ్యక్షురాలు కొండాపురం కస్తూరి,మండల అధ్య క్షులు పొట్టేళ్ళ పెంచలయ్య, మండల నాయకులు బెల్లం అంక య్య,వేంకటగిరి నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు తులసి దాస్, హరి కృష్ణ,ఆవుల అంకయ్య,అవుల శశి, బెల్లం వెంకటేశ్వర్లు, నాయకులు, వీర మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అక్రమాలను ఎండగడదాం : ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : చంద్రబాబు అక్రమ అరెస్టు, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేస్తున్న దుర్మార్గపు పాలన, వైసీపీ నేతల దందాల గురించి వివరిస్తూ ఇంటూరి నాగేశ్వరరావు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో వాస్తవాలు ఏమిటో, శిక్షణ పొందిన వారే బయటకు వచ్చి చెబుతున్నా ఈ చెవిటి ప్రభుత్వం వినడం లేదన్నారు. లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు.. కందుకూరులో వైసీపీ నేతల దందా మితిమీరి పోయింది. ఇసుక, మట్టి దోచుకోవడమే గాక కొండలను పిండి చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే కనుసన్నల్లోనే అక్రమాలు జరుగుతున్నాయని ప్రజలు గ్రహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, స్థానిక నాయకులు రావి రాంబాబు, అత్తోట మాల్యాద్రి, కలవకూరి మాధవరావు, మహర్షి శ్రీను, దివి రవిశేఖర్, వడ్డెళ్ళ వెంకట్రావు, రావి జాలయ్య, రావి వెంకటేశ్వర్లు, చిమ్మిరి రామచంద్ర ప్రసాద్, దివి మల్లికార్జున, ఓరుగంటి వెంకట్రావు, కాకుమాని ఆంజనేయులు, కాకుమాని శీను, బొట్ల రమణయ్య, నల్లూరి సింగయ్య, బెల్లం వెంకటేశ్వర్లు, పిడికిటి రఘు, గనిపినేని మల్లికార్జున, ఉన్నం కృష్ణమోహన్, వేముల నాగయ్య, దివి వెంకటేశ్వర్లు, అమరా రామలింగయ్య, దివి కోటేశ్వరరావు, గుండవరపు రమేష్, ద్రోణాదుల మణి, దివి శ్రీధర్, కల్లూరి శ్రీనాథ్, పచ్చవ నవీన్, రావి పద్మ, చల్లా కృష్ణవేణి, అశ్విని సుధారాణి, ముక్కు ప్రసన్న, గోగినేని రాధ, రావి వరమ్మ, వెంకట లక్ష్మి, చిమ్మిరి పావని, జొన్నలగడ్డ సుశీల, వర్దినేని వరలక్ష్మమ్మ, కంసాని మయూరి, తాటికొండ అనిల్ కుమార్, నాయకులు చదలవాడ కొండయ్య వడ్డెళ్ల రవిచంద్ర, షేక్ రఫీ, గోచిపాతల మోషే, బెజవాడ ప్రసాద్, రాయపాటి శ్రీనివాసరావు, షేక్ మున్నా, కల్లూరి వెంకటేశ్వర్లు బత్తిన మాల్యాద్రి, చవిడిబోయిన వెంకటకృష, పులి నాగరాజు, షేక్ జియావుద్దీన్, షేక్ గౌస్ బాషా, నగర జయకృష్ణ, కోటపూరి శీను, వడ్లమూడి చెంచు నారాయణ, మచ్చా మనోహర్, షేక్ మమ్ముషా, షేక్ అబ్దుల్ రెహమాన్, నల్లూరి యలమంద, లింగాబత్తిన మాల్యాద్రి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

మన దేశం మన మట్టిలో చురుగ్గా వెటర్నరీ, పాల్ టెక్నికల్ విద్యార్థులు

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మండలంలోని బోజ్జనపల్లి పంచాయతీ పరిధిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వెటర్నరి పాల్ టెక్నిక్ విద్యార్థులు ఇంటర్న్‌షిఫ్ కార్యక్రమమంలో భాగంగా మన దేశం - మనమట్టి కార్యక్ర మంలో భాగంగా క్లీన్ ఇండియా కార్యక్రమాన్ని 19 వతేది నుండి 25వ తేది వరకు నిర్వహించ నున్నారు. రాపూరు చుట్టు ప్రక్కల గ్రామాలలో గిలకపాడు, తుమాయి,ఆకలి వలస, సిద్దవరం చుట్టు ప్రక్కల పామ్స్‌లో పశు వైద్య సేవలు, వివిధ జబ్బు లకు సంబందించిన చికిత్స ఉచితంగా చేయనున్నారు. గ్రామ ప్రజ లకు విద్యా ర్థులు అవగాహన కల్పించడం జరిగిందని ప్రిన్స్ పాల్ డాక్టర్ ఇందిరా తెలియజేసారు.ఈ కార్యక్రమములో డాక్టర్ శ్రీహరి, డాక్టర్ సుప్రజ, డాక్టర్ రాజేష్, విశాలి, గురవయ్య, పవన్ కుమార్ సుబ్బాయుడు, చెంచురావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంధాలయంలో విద్యార్థులకు శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - రాపూరు : దశరా శరన్నవ రాత్రి వేడుకలు సందర్భంగా విద్యార్థులకు సెలవుల కారణంగా రాపూరులోని గ్రంధాలయంలో ఇన్చార్జి జె.ధనమ్మ విద్యార్థులకు శిక్షణా తరుగుతులు నిర్వహించారు. ఐదవ రోజు గురువారం పిల్లలకు కథలు, కథనాలు, మ హనీయులు జీవిత చరిత్ర విశేషాలు, ఆటల గురించి సంబంధిత మేదావులతో విద్యార్దులకు బోధించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ దమ్మాయిరమణయ్య గ్రంధాలయ సహాయకులు వేంకటేశ్వర్లు, పాఠకులు, పిల్లలు పాల్గొన్నారు.

బీసీలు ఐక్యం కావాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు : బీసీ కులాలన్నీ కలిసి ఐక్యంగా ఉంటేనే తమ హక్కులు సాధించుకునే అవకాశం ఉంటుందని రాష్ట్ర బీసీ సంఘం నాయకులు దేవరాల సుబ్రహ్మణ్యం యాదవ్, నడవడి ముత్యం గౌడ్లు తెలిపారు. ముత్తుకూరులో నిర్మించిన బీసీ భవన్ ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు బీసీలను తమకు ఓట్లు వేసే వారిగా మాత్రమే చూస్తున్నాయని, బీసీలకు అందాల్సిన సంక్షేమ పథకాలను, సీట్ల పంపిణీలో బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. రిజర్వేషన్ ప్రకారం ఉన్న ఎన్నికల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని ఆ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పాల్గొన్నారు

నూతనదంపతులను ఆశీర్వదించిన శాసనసభ్యులు

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలుమండలం కప్పరాళ్ల తిప్ప సెంటినరీ తెలుగుబాప్టిస్ట్ చర్చి లో గురువారం నూతనంగా జతపరచ బడిన ఆకుల విజయకుమార్, సరళలకుమార్తె అక్ష య, ఇలియాజ్ కుమార్‌లను కావలి శాసన సభ్యుడురామిరెడ్డిప్రతాప్ కుమార్ రెడ్డి ఆశీ ర్వదించాడు. తనకుమార్తె వివాహానికి ఆహ్వా నించిన వెంటనే వచ్చినూతన దంపతులను ఆశీర్వదించిన శాసనసభ్యునికికుటుంబసభ్యులు ధన్య వాదాలు తెలిపారు పైకార్యక్రమంలో ఆయన వెంటబోగోలు మండలకన్వీనర్ మద్దిబోయినవీరరఘు యువత అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు బోగోలు సర్పంచ్ పందిపాటిఅనిత చర్చ్ ఫాదర్ రెవరెండ్ డాక్టర్ పౌలయ్య గ్రామపెద్దలుఆకుల డేవిడ్ పాల్ ఆవుల నాగేశ్వరరావు మేకలసాల్మన్ రాజు ఆవులదావీదు తదితరులు ఉన్నారు.

ప్రజారోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-లింగసముద్రం: ప్రజల ఆరోగ్యం కోసం ఆలోచించిన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రూపకల్పన చేశారని ఎమ్మెల్యే మహీధర రెడ్డి అన్నారు గురువారం లింగసముద్రం-2 సచివాల యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమం జరిగింది. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఆరోగ్యశ్రీ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ప్రజలకు ఆరోగ్యం కోసం నిధులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి ఇంకా ప్రజల్ని సంపూర్ణ ఆరోగ్యం చేయాలని లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రూపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ , డాక్టర్ వర్షిత,డాక్టర్ మౌనిక, డాక్టర్ పేరయ్య, ,డాక్టర్ సమీర్ పాల్గొన్నారు. ఎంపీడీవో ఎంపీడీవో శేషు బాబు లింగసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శాఖకమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాసులు ఎమ్మార్వో రాధాకృష్ణ, వైసీపీ నాయకులు తిరుపతి రెడ్డి కృష్ణారెడ్డి ఎంపీటీసీలు సర్పంచులు ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎంలు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

అదాని వరల్డ్ స్కూల్లో ముగిసిన ఫుట్బాల్ పోటీలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: కృష్ణపట్నం వరల్డ్ స్కూల్ లో నాలుగు రోజులుగా జరిగిన రెండు రాష్ట్రాల అండర్ 19 ఫుట్బాల్ పోటీలు గురు వారం ముగిశాయి. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభలో జరిగిన కార్యక్రమంలో కృష్ణ పట్నం పోర్ట్ నందు గల అదాని వరల్డ్ స్కూల్ వేదికగా నిర్వహించిన సి వి ఎస్ ఈ క్లస్టర్స్ -7 ఫుట్‌బాల్ టోర్నమెంట్ విజయ వంతంగా ముగిసింది. ఈ సభకి ముఖ్యఅతిధులుగా అదాని కృష్ణపట్నం పోర్ట్ హెచ్ ఆర్ హెడ్ గణేష్ శర్మ గారు, జిందాల్ పవర్ ప్లాంట్ హెడ్ శ్రీనివాస్ రావు, హెచ్ ఆర్ హెడ్ విల్సన్ గారు పోర్ట్‌సెక్యూరిటీ హెడ్ వెంకటేష్ భాస్కర్, సీసీమ్ హెడ్ రామానంద్ యాదవ్, విచ్చేసి గెలుపొందిన జట్లకు ట్రోఫీలను అందజేసి అభినందనలు తెలియజేసారు. అదాని వరల్డ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సిరియాల మాట్లాడుతూ 4 రోజులు పాటు జరిగిన ఈ టోర్నమెంట్ లో మొత్తం 62 పాఠశాలలు నుంచీ 1000 కి పైగా విద్యార్థులు పాల్గొనీ క్రీడా స్ఫూర్తితో చక్కటి ప్రతిభను కనబరిచారు అని తెలియజేశారు. ఈ పోటీలో.నేవి చిల్డ్రన్ స్కూల్ విశాఖపట్నం పాఠశాల ప్రథమ స్థానం లోనూ, శ్రీసత్యసాయి గురుకుల్ రాజమండ్రి ద్వితీయ స్థానంలోను, ఆర్మీ పబ్లిక్ స్కూల్ ఆర్కేపురం తృతీయ స్థానంలో నిలిచాయి, నాలుగవ స్థానంలో మికైల్స్ హైదరాబాద్ అని తెలియజేశారు. అలాగే.నేవి చిల్డ్రన్ స్కూల్ పాఠశాలకు చెందిన భవేష్‌అనే విద్యార్థికి బెస్ట్ గోల్ కీపర్ అవార్డ్ సొంతం చేసుకోగా, సత్య సాయి గురుకుల్ పాఠశాలకు చెందిన సునీల్ కు బెస్ట్ గోల్ స్కోరర్ అవార్డ్‌నీ సొంతం చేసుకున్నారు. అవార్డ్ ల ప్రదానోత్సవం అనంతరం సిబిఎస్ఇచే ఈ టోర్నమెంట్ కీ అబ్జర్వర్ గా నియమించబడిన సి. హెచ్. మధు మాట్లాడుతూ చక్కటి ఆహ్లాదకర వాతావరణంలో అన్నిరకాల సదుపాయాలు, వసతులు కల్పించి విజయ వం తంగా ఈ టోర్నమెంట్‌ను నిర్వహించిన అదానీ వరల్డ్ స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలియ జేసారు.

విశ్వకర్మ పథకం అవగాహన సదస్సులో ఆర్కాట్ కుమార్

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన, విశ్వకర్మ పథ కం అవగాహన సదస్సులో తాను పాల్గొన్నట్లు విశ్వకర్మ కౌన్సిల్ యోజన సెల్ నెల్లూరు జిల్లా కన్వీనర్ ఆర్కాట్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. నెల్లూరు జిల్లా బిజెపి అధ్యక్షులు వంశీధర్ రెడ్డి ఆదేశాల మేరకు విజయవాడ రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో తమ పార్టీ అధ్యక్షురాలు పురంధరీశ్వరి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోపి శీను ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారని తెలిపారు. పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ఉద్దేశించి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మాట్లాడాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క చేతి వృత్తిదారులకు కులమతాలకు అతీతంగా ఈ పథకాన్ని అందజేయాలని ఆమె సూచించారని తెలిపారు. ఇందుకు జిల్లాలోని ప్రతి మండలాలలో ఉన్నటువంటి 18 రకాల చేతి వృత్తులను గుర్తించి వారికి పథకాన్ని అందించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఇందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, నెల్లూరు జిల్లాలోని బిజెపి నాయకులందరూ పాల్గొన్నారని తెలిపారు.

లింగసముద్రంలో బౌద్ధ దీక్ష

విశాలాంధ్ర-లింగ సముద్రం : నెల్లూరు జిల్లా లింగ సముద్రం అంబేద్కర్ నగర్‌లో జొన్నకూటి మోహనరావు, వెంకటరత్నం దంపతుల కుమారులకు బౌద్ధ సంప్ర దాయంలో కేశఖండన కార్యక్రమం గురువారం జరి గింది. ఈ కార్యక్రమంలో బౌద్ధ ఉపాసకులు గాంధ్ర హరి ప్రసాదరావు నిర్వహించారు. ఈ సందర్భంగా మోహనరావు దంపతులతో పాటు అతని మిత్రులు కూడా త్రీ శరణ,పంచశీల ప్రతిజ్ఞలతో పాటు బౌద్ధ దీక్షను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బంధు మిత్రులందరూ పాల్గొన్నారు.

చదవడం - మాకిష్టం

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాడు లోని శాఖ గ్రంధాలయం లో చదవడం మాకిష్టం అనే కార్యక్రమంలో భాగంగా ముందుగా విద్యార్థులతో నీతి కథలు,జనరల్ నాలెడ్జ్,విజ్ఞానాన్ని పెంపొందించే వివిధ రకాల పుస్తకాలు చదివించి, అనంతరం వారితో మానసిక ఆనందం కోసం లెమన్ %ఞ% స్పూన్ అనే ఆటను ఆడించడం జరిగినది.ప్రతి రోజూ పాల్గొని గెలుపొందిన విజేతలకు చివరి రోజు బహుమతులు అందజేయబడును.అని ఈ కార్యక్రమంలో మొత్తం 41 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు గ్రంథ పాలకుడు డి.కోటేశ్వరరావు, ఒక ప్రకటనలో తెలిపారు

కందుకూరు పురపాలక సంఘం

ఆర్ఓసీ నెం: 1424/ 2023 / సీఎంఎం   తేదీ : 19-10-2023

ప్రకటన

ఎన్‌యుఎల్ఎం (నేషనల్ అర్బన్ లఫ్లీ హుడ్ మిషన్)లో భాగంగా ఇళ్ళు లేనివారికి షెల్టర్ కల్పించే పథకంలో భాగంగా జీఓ.ఎంఎస్. నెంబర్ : 511, తేదీ : 28.12.2023 విధి విధానాలకు లోబడి కందుకూరు పురపాలక సంఘంలో నైట్ షెల్టర్ ఏర్పాటు మరియు దాని నిర్వహణ కొరకు ఆసక్తిగల స్వచ్ఛంద సేవా సంస్థల వారికి ఈ ప్రకటన ద్వారా ఆహ్వానించడమైనది. ఆసక్తిగలవారు తేదీ : 26-10-2023 లోపు మీ యొక్క వివరాలతో పురపాలక సంఘంలో అప్లికేషన్లు సమర్పిం చవలసినదిగా కోరడమైనది. మరిన్ని వివరములు/ సందేహాల నివృత్తి కొరకు మెప్మా సీఎంఎం వారిని సంప్రదించవలసినదిగా కొరడమైనది.

సం..
కమిషనర్
కందుకూరు పురపాలక సంఘం

2024ఎన్నికలలో ఇదే ప్రజా తీర్పు :అరిగెల నాగేంద్రసాయి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వామపక్షాల ఆధ్వర్యములో గురువారం నెల్లూరు నగరంలో ఆత్మకూరు బస్టాండు వద్ద కరెంటు ఛార్జీలు పెండం మీద ప్రజా అభిప్రాయ సేకరణలో భాగంగా ప్రజా బ్యాలెట్ ను నిర్వ హించారు. ఈ సందర్భంగా పోలైన ఓట్లను లెక్కించిన అమంతరం ఫలి తాలను సి.పి.ఐ నగర కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి ప్రకటిం చారు. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి అరిగెలనాగేంద్ర సాయి, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ లు మాట్లాడుతూ ప్రజా అభిప్రాయం కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం లో 841మంది వారి అభిప్రాయం ఓటు ద్వారా తెలియజేయగా 831 మంది కరెంటు ఛార్జీలు పెంచడాన్ని వ్యతిరేకిస్తూ ఓటు వేయడం జరిగింది. దీన్నిబట్టి చూస్తే ప్రభుత్వాలు ప్రజలను ఏ విధంగా దోపిడీకిగురిచేస్తున్నాయో, ప్రజలు ఏవిధంగా ఇబ్బందులుఎదుర్కొంటున్నారోప్రజల ఆవేదనవారి బాధ, కేవలం నాలుగు గంటల సమయం (ఉదయం 9 గం నుంచి మధ్యా హ్నం 1 గం వరకు) లో ప్రజలు ఇచ్చిన తీర్పు చూస్తుంటే అర్థం అవు తుందన్నారు. ఈ తీర్పుతో రాబోవు ఎన్నికలలో ప్రభుత్వానికి ప్రజలు ఏవిధంగా బుద్ది చెప్పనున్నారో స్పష్టంగా అర్థమవుతుందని తెలిపారు. రోజు రోజుకు వివిధరకాల చార్జ్ లు ప్రజలపై కరెంటు చార్జీల అదనపు భారం మోపుతున్న ప్రభుత్వాలు ఇప్పటికైన మేల్కొని ప్రజలకు ఊరటకలిగించే విధంగా కరెంటు చార్జీలను తగ్గించాలన్నారు. రానున్న రోజుల్లో కరెంటు ఉద్యమం మరింత ఉధృతంగా మారనున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ సీనియర్నాయకులువి.రామరాజు, సిపిఐ నగర సహాయ కార్యదర్శి సిరాజ్, ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులుకె.అంజ నేయులు సిపిఐ నగర నాయకులువాటంబేటి నాగేంద్ర, , కె.సతీష్, కె.స్టాలిన్, వి.ప్రత్యూష్, సుబ్బరాయుడు , టి.సుబ్రమణ్యం,జిల్లా భవన నిర్మాణ కార్మికసంఘంకార్యదర్శిషేక్ ముక్తియార్ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నాసిపియంనగర కార్యదర్శికత్తిశ్రీనివాసులు, జి.నాగేశ్వరరావు, సూర్యనారాయణ,సిపిఐ(యం.ఎల్)న్యూడెమోక్రసీ నాయకులు సాగర్, కె.రాంబాబు తదితరులుపాల్గొన్నారు.

గృహ సారధుల బుజస్కందాలపై పార్టీ

విశాలాంధ్ర-ముత్తుకూరు : జగనన్న రాష్ట్రానికి ఎందుకు ముఖ్యమంత్రి కావాలని కార్యక్రమం పూర్తిగా గృహసారథిల భుజస్కంధాలపైనే ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. జగనన్న రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలి అనే కార్యక్రమం పై మండల కేంద్రంలోని వైసీపీ కార్యాలయం వద్ద గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లకు మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి విడతలు అధికారులు, గృహసారథులు, మండల కన్వీనర్లు, సచి వాలయం కన్వీనర్లు, వాలంటీర్లు కలిసి సచివాలయ సందర్శన చేయా ల్సి ఉంటుందన్నారు. అక్కడే ఇప్పటివరకు సంక్షేమ పథకాలను అందు కున్న వారి జాబితాను ఆవిష్కరించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గం గృహ సారథుల కన్వీనర్ కోడూరు కల్ప లతారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, మండల గృహస్థారకు కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్, ఎంపీపీ గండ వరం సుగుణ, నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, మునుకు రవి కుమార్ రెడ్డి, పోలిరెడ్డి చిన్నపరెడ్డి, నడవడి ముత్యం గౌడ్పుట్టింపాడు జనార్దన్ రెడ్డి, సర్పంచులు జనార్దన్ రెడ్డి, ఆలపాక సీనయ్య, దారా విజయ్ కుమార్, అన్నా బత్తిన కృష్ణ వేణి, బూదూరు లక్ష్మి, హారిక రెడ్డి, మస్తానమ్మ, బ్రహ్మదేవం సర్పంచ్, ఎంపిటిసి లు నవీన్ భాష, వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశానికి ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ : మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు: మన రాష్ట్రంలో పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి అవలంబిస్తున్న విధానాలు భారతదేశా నికే ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్రవ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారంపొదలకూరు మండలం వావిం టపర్తి గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు మంత్రి ప్రారంభోత్సవాలు చేశారు.ఈ సందర్భంగామంత్రి మాట్లాడుతూ ప్రజలు తమ గ్రామాలను దాటి బయటకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందన్నారు. రాష్ట్రంలో అవలంబిస్తున్న విధానాలను దేశం ఆచరి స్తుందన్నారు.ఇచ్చిన ప్రతి ఒక్క హామీని మాట తప్పకుండా అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు. 2019 నుంచి ఇప్పటివరకు తనహయాంలోవావింటపర్తి గ్రామంలో రూ.9.35 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. ఒక కోటి 13 లక్షల రూపాయలతో నిర్మించిన వనంతోపు- మొగళ్లూరు రోడ్డును ప్రారం భించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సందర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, జిల్లా ఉద్యానవన అధికారి సుబ్బారెడ్డి, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, ఎంపీడీవో నగేష్ కుమారి,తాసిల్దార్ వీరవసంత కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధశాఖలఅధికారులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్ తోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట : అభివృద్ధి చెందాలన్నా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిరా ఘాతంగా సాగాలన్న ముఖ్యమంత్రి జగన్ తోనే సాధ్యమని ఆత్మకూరు నియోజకవర్గ పరిశీలకులు గురు మోహన్ తెలిపారు.ఎందుకు ఆంధ్రాకి జగనే కావాలి? అన్న నినాదంతో ఏ.యస్. పేట మండలస్థాయి శిక్షణా కార్యక్రమం స్థానిక వెంకటేశ్వర కళ్యాణ మండపంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆత్మ కూరు నియోజకవర్గ పరిశీలకులు గురు మోహన్ పార్టీ నాయకులకు ప్రజాప్రతినిధులకు దిశా నిర్దేశం చేశారు. నవంబర్ 1 నుంచి జరిగే ఎందుకు ఆంధ్రాకి జగనే కావాలి? అనే కార్యక్రమం పై మండల స్థాయిలో నాయకులకు, ప్రజా ప్రతినిధులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.యస్.పేట మండల మండల పరిషత్ అధ్యక్షు రాలు పద్మజా రెడ్డి జడ్పిటిసి పందేళ్ళపల్లి రాజేశ్వరమ్మ జేసీఎస్ మండల కన్వీనర్ వెంకట రమేష్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు సంధాని భాష మాజీ కోఆప్షన్ సభ్యులురియాజ్ అహ్మద్ అన్ని పంచాయతీల వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మొగలిచర్ల వాసికి డాక్టరెట్ ప్రధానం

విశాలాంధ్ర-లింగసముద్రం : ప్రముఖ సినీ నటుడు మరియు సంఘసేవకుడు అయిన పవని మునీంద్ర బాబుకు అమెరికా లోని ప్రముఖ విశ్వవిద్యాలయం అయినటువంటి హోప్ థియో లాజికల్ విశ్వవిద్యాలయం వారు మునీంద్ర బాబు చేసినసేవలకు గాను, చిక్కడపల్లి లోని త్యాగరాయ గాన కళా క్షేత్రం లో గౌరవ డాక్టరేట్ ప్రధానము చేయడం జరిగింది. ఈ యూనివర్సిటీ వారు ప్రతి సంవ త్సరం భారతదేశంలో సంఘసేవకులను గుర్తించి వారికీ డాక్టరేట్ ప్రధానం చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా మునీంద్ర బాబు మాట్లాడుతూ డాక్టరెట్ రావడం ఎంతో సంతోషం గా ఉందని, ఈ డాక్టరెట్ నాబాధ్యతను మరింత పెంచిందని, మరిన్ని సేవ కార్యక్ర మాలతో ముందుకు వెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమం లో వారి సోదరులు ప్రముఖ హైకోర్టు న్యాయవాది శివకుమార్ పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా "జగనన్న ఆరోగ్య సురక్ష"

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్దేశించిన "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమాన్ని సచివాలయాల పరిధిలో పటిష్టంగా అమలు చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ కార్యదర్శులను ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక ఆకుతోట, ఎన్. బి.టి కాలనీ, పాత చెక్ పోస్టు మైపాడు రోడ్, చాకలి వీధి ప్రాంతాల్లోని పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను కమిషనర్ వికాస్ మర్మత్ గురువారం తనిఖీ చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ అమలును అన్ని సచివాలయాల్లో ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని, జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వైద్య సదుపాయాలు అవసరమైన అందరికీ చేరువయ్యేలా సచివాలయం హెల్త్ సెక్రెటరీలు కృషి చెయ్యాలి అని కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, జిజియా బాయి, మెడికల్ అధికారులు, టి.పి.ఆర్.ఓ ప్రసాద్, హెల్త్ సెక్రటరీలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పెంచిన కరెంటు చార్జీలకు నిరసనగా ప్రజా బ్యాలెట్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద సిపిఐ,సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచుతున్న కరెంటు చార్జీ లకు నిరసనగా ప్రజా బ్యాలెట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మాన్ని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యం. మల్లికార్జున మొదటి అభిప్రాయ ఓటును వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. మాలకొండయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ ఏ గౌస్ లు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతులు ప్రజా ఉద్యమాలపై ఎన్ని నిర్బంధాలు చేసినా ప్రజా ఉద్యమాలు ఆగవని, ప్రజా బ్యాలెట్లు తమ అభిప్రాయా లను ఓటు ద్వారా తెలిపేందుకు అధిక సంఖ్యలో తరలి వచ్చిన ప్రజలే అందుకు నిదర్శనమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, సహాయ కార్యదర్శి పి బాలకోటయ్య, సిపిఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య, ఏఐటీయూసీ నియో జకవర్గ కార్యదర్శి వై ఆనందమోహన్, ఏఐవైఎఫ్ నాయకులు దాసరి వెంకట్రావు బొల్లోజుల మణికంత, గుడ్లూరు సిపిఎం మండల బాధ్యులు జి వెంకటేశ్వర్లు, ఉలవపాడు సిపిఎం మండల బాధ్యులు జీవీబీ కుమార్, సిపిఎం కందుకూరు పట్టణ నాయకులు డి రామ్మూర్తి, ఎస్.కె మున్వర్ సుల్తానా, ఎం పద్మ, డి మాలకొండ రాయుడు ఎం.ప్రసాద్, ప్రజా సంఘాల నాయకులు బి వెంకటేశ్వర్లు, పాలేటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తాయర్ గజలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలం పెంచలకోన క్షేత్రంలో స్వయంభూగా వెలసి భక్తుల ఇల వేల్పుగా వెలుగొందు చున్న స్వయం భూ శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి పట్టమహిషి ఆదిలక్ష్మి తాయారు కి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం మూలమూర్తి అమ్మవారికి వస్త్ర సమర్పణ, పుష్పాలంకరణ, స్నపన తిరుమం జనం,గజలక్ష్మి అలంకారం జరిగింది.ఈ కార్యక్రమాని కి ఉభయకర్తలుగా దామెర్ల సత్య శ్రీనివాస్, లలితా లక్ష్మి, అమరా శ్రీరాముల శెట్టి నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమీషనర్, కార్యనిర్వహణ అధి కారి కోవూరు జనార్ధన్ రెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట : ప్రభుత్వం ఎంతో సదాశయంతో పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ఏర్పాటు చేసిందని ప్రతి ఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవా లని పేదలకు కార్పొరేట్ వైద్యం గ్రామస్థాయిలోనే అందించే ఈ కార్య క్రమాన్ని అందరూ ఉపయోగించుకోవాలని ఎంపీపీ శ్రీమతి బి పద్మజా రెడ్డి కోరారు. ఏఎస్ పేట మండలం కొండమీద కొండూరు గ్రామంలో సర్పంచ్ సరస్వతమ్మ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిం చారు. ఎంపీపీ పద్మజా రెడ్డి పాల్గొని ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. జే సి ఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని ప్రజలను ఆరోగ్యవంతు లను చేసేందుకు ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. ఆరోగ్యాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించు కోవాలన్నారు. ఎంపీడీవో ఏం భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వందలాది మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ నాయకులు గోసల శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి మండలంలోని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు, వైద్యులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ :నగర వ్యాప్తంగా డ్రైను కాలువల్లో పూడికతీత పనులు, మురుగు పారుదలకు చర్యలు, దోమల వ్యాప్తి నిర్మూలన వంటి వివిధ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, పారిశుద్ధ్య సమస్యలను పరిష్కారించాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులకు సూచించారు. పారిశు ద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా కలెక్టర్ ఆఫీసు, ఆచారీ వీధి, గాంధీ బొమ్మ, కొత్త హాల్ సెంటర్, నాలుగు కాళ్ల మండపం తదితర ప్రాంతాలను గురువారం ఉదయం అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వేలూరు మహేష్, నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, శానిటరీ సూపర్వైజర్ లు, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ వాలంటీర్లుగా నమోదు చేసుకోండి

విశాలాంధ్ర - కావలి: రెడ్ క్రాస్ ద్వారా సమాజసేవా కార్యక్రమాలలో పాల్గొనదలచినవారు వాలంటీర్లుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకమండలి సభ్యులు డాకారపు రవిప్రకాష్ కోరారు. గురువారం ఆయన డిబియస్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సూచన మేరకు రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ ఏ శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అశ్వనికుమార్ పరిడ లు పది లక్షల మంది నూతన వాలంటీర్ల నమోదు కార్యక్రమం చేపట్టారని అన్నారు. రెడ్ క్రాస్ వాలంటీర్ గా స్వచ్చంద సేవ చేయదలచినవారు, గూగుల్ ప్లే స్టోర్ నుండి ఏపీ రెడ్ క్రాస్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని అందులో తమ పేరు, ఇతర వివరాలు నమోదు చేసు కోవాలని అన్నారు. 8 నుండి 12వ తరగతి లోపు విద్యార్థులు జూనియర్ రెడ్ క్రాస్ లోను, డిగ్రీ, ఆపై చదివే విద్యార్థులు యూత్ రెడ్ క్రాస్ లోను, విద్యార్థులు కాని 15 నుండి 40 సంవత్సరాల లోపు వయస్సు గలవారు స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబియస్ కళాశాల కరెస్పాండెంట్ మరియు జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ దామిశెట్టి సుధీర్ నాయుడు, కావలి రెడ్ క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరి రెడ్డి, డిబియస్ పరిపాలనాధికారి రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ ఆర్టీసి డియం

విశాలాంధ్ర - కావలి: అక్టోబర్ 20వ తేది శుక్రవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు "డయల్ యువర్ డియం" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు గురువారం తెలిపారు. కావున ప్రజలు, ప్రయా ణికులు 9959225643 నెంబర్ కు ఫోన్ చేయడం ద్వారా ఈ కార్యక్రమం లో పాల్గొని తమ యొక్క అమూల్యమైన సూచనలు, సలహాలు ఇచ్చి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని కోరారు. కావలి డిపో పరిధిలోని ప్రాంతాల ప్రజలు ఈ కార్యక్రమం లో పాల్గొని తమ సమస్యలను తెలపాలని, ఆర్టీసీ కల్పిస్తున్న సౌకర్యాలు, పథకాలు, రాయితీల గురించి తెలుసుకుని కావలి డిపో అభివృద్ధికి దోహదపడాలని డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు పేర్కొన్నారు.

నిస్వార్థ ప్రజా నాయకుడు రావి ప్రసాద్ నాయుడు

సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-జలదంకి : నిస్వార్థ ప్రజా నాయకుడు రావిప్రసాద్ నాయుడు అని వైఎస్ఆర్సిపి ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం కేశవ రం సచివాలయ పరిధిలోని తిమ్మసముద్రం, అనంతరాము కాలనీ, ఎస్ఆర్ పురం కండ్రిగ, ఎస్సీ, ఎస్టీ కాలనీలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. రావి ప్రసాద్ ఆధ్వర్యంలో మేకపాటి రాజగోపాల్ రెడ్డికి అడుగడుగున ఘన స్వాగతం లభించింది. సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను మేకపాటి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతున్న తీరును మేకపాటి రాజగోపాల్ రెడ్డి పరిశీలించారు. రవి ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి చెందిన 120 మంది మేకపాటి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా వైసిపి కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కొడవలూరు ధనుంజయ రెడ్డి,మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, జడ్పిటిసి శివ లీలమ్మ, సొసైటీ డైరెక్టర్లు ఇసుక మదన్ మోహన్ రెడ్డి, గొట్టిపాటి ప్రసాద్ నాయుడు, సర్పంచ్ బోడిమల్ల కృష్ణారెడ్డి, వైసిపి నాయకులు సురే శేషారెడ్డి, గుమ్మిడి రమేష్, నన్నూరి ఆరోన్, లేటి సుధీర్, ఎంపీడీవో శ్రీధర్ బాబు, తహసిల్దార్ సిహెచ్ పద్మావతి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కోసం పోలేరమ్మ తల్లికి పూజలు

విశాలాంధ్ర-జలదంకి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు త్వరగా విడు దల కావాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ ఉదయగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు ముఖ్య అతిథిగా జమ్మలపాలెం గ్రామంలోని పోలేరమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు నూట ఒక్క టెంకాయ కొట్టి పోలేరమ్మ ఆశీ స్సులు కోరారు. ఈ సందర్భంగా బొల్లినేని రామారావు మాట్లాడుతూ కేవలం రాజకీయ కక్షతోనే చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేశారన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఏ ఒక్క రూపాయి అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేశారు. భర్తను కూడా చూడనీయకుండా నారా భువనేశ్వరమ్మని పోలీసులు చేత అడ్డుకుంటున్నారని, తెలిసినవాళ్లు జైల్లోకెళితే వారిని అందరూ పరామర్శిస్తారని, అలాంటిది మాజీ ముఖ్య మంత్రి భార్యను కూడా అడ్డుకోవడం దారుణమైన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి, వంటేరు జయచంద్ర రెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, మునగాల తిరుమలరెడ్డి, పచ్చ పెంచలనాయుడు, కంచర్ల వినోద్, ఏగూరి రఘు, నిమ్మలపల్లి రామచైతన్య, జాజల మనోజ్, ఒంటేరు మాల్యాద్రి, పాలంకి వేణు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు వ్యాపారస్తులకు జవాబుదారీగా ఉండాలి - ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : అధికారులు వ్యాపారస్తులకు జవాబుదారీగా ఉండాలి అని ఎమ్మెల్యే మానుగుంట మహీధర రెడ్డి అన్నారు. స్థానిక మార్కెటింగ్ యార్డ్ లో ధరల స్థిరీకరణ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా పంటలకు మంచి ధర కల్పించాలన్నారు. డైరెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సుబాబులు, జామాయిలు కు మంచి రోజులు వస్తాయని ఆయన అన్నారు.